"హత్య చెయ్యాలి" అద్దంలో చూసుకుంటూ వందోసారి అనుకున్నాడు ప్రసాదు.

ప్రసాద్‌కి ఇరవై ఏళ్ళుంటాయి. డిగ్రీ ఫైనల్ చదువుతున్నాడు. ఈ కాలం కుర్రవాళ్ళకి ప్రతినిధిలా వుంటాడు. లేటెస్ట్ మోడల్ "బుల్లెట్ హోల్స్ జీన్స్ ప్యాంటు" దానిమీద ఎక్కడ పడితే అక్కడ చిరిగిన "మల్లు చొక్కా" అతడి స్టాండర్డ్ డ్రస్. ఒకసారి వేస్తే ఏ పదిహేను రోజులకో మార్చేది వాటిని.

# హత్య చెయ్యాలి

-కేతవరపు వెంకటరమణమూర్తి



## మందు పేరు

పేషెంట్: ఏవండీ! తలనొప్పికి మొన్న ఇచ్చిన రకం టాబ్లెట్ ఒకటివ్వండి!''

కెమిస్ట్: ''మొన్న ఇచ్చిన టాబ్లెట్ అంటే ఎలా గుర్తుంటుంది? పేరు చెప్పండి!''

పేషెంట్: ''సీతామహాలక్ష్మి!''

-కంకిపాటి ప్రభాకరరావు

''నిన్న రాత్రి చూసిన సినిమాలో ఫస్ట్ షాట్ హత్యే. ఆ హీరో ఎంత పొగ్గా, హీమాన్‌లా హత్య చేశాడు?'' పరవశంతో కళ్ళు మూసుకొని మళ్ళీ అదృశ్యాన్ని గుర్తుకు తెచ్చుకున్నాడు.

— అర్ధరాత్రి పన్నెండయిఉంటుంది. ఊరంతా నిద్రలో ఉన్నవేళ, వీధి దీపాలు తీరిగ్గా కబుర్లు చెప్పుకుంటుండగా, ఓ జీపు వేగంగా ఆ వీధిలోకి వచ్చి, ఓ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ ముందు ఆగుతుంది. ఆ జీపు ఆగడం కూడా ఎంత స్టైల్‌గా వుంది?

జీపు ఆగిన రెండు నిముషాలు నిశ్శబ్దం. ఎవరూ దిగరు దాంట్లోంచి. ఓ తల నిదానంగా బయటకు వచ్చి అటూ ఇటూ చూస్తుంది. ఎంత క్లోజ్ షాట్ అది? కళ్ళు, ముక్కు, దానికింద గుబురుగా పెరిగిన మీసాలు, సిగరెట్లు కాల్చి వూదా రంగులోకి మారిన పెదాలు మాత్రం చూపించాడు. కమేరా ఏంగిల్ తలపై నించి డయాగ్నల్‌గా ఫిక్స్ చేయడం వల్ల అద్భుతమైన ఫ్రేమ్ కంపోజింగ్ కుదిరింది.

ఆ తల నిదానంగా వెనక్కి తిరిగి సౌజ్ఞ చేసేసరికి జీపు లోంచి దిగుతుందో ఆకారం. ముందర లోటో మాస్ వేసుకున్న కాళ్ళు బయటకు వస్తాయి. కమేరా ఏంగిల్ మార్చాడిపుడు. కాళ్ళ వెనకాలే లో లెవెల్‌లో ఫిక్స్ చేశాడు. నిదానంగా ఆ కాళ్ళు ఆ అపార్ట్‌మెంట్ బ్లాక్ మెట్లమీద అడుగు పెట్టి, వేటకు బయల్దేరే సింహంలా ఒక్కొక్క అడుగే ఎత్తి ఎత్తి వేస్తూ ఫస్ట్ ఫ్లోర్ చేరుకుంటాయి.

అపుడు చూపిస్తాడు హీరోని వెనక నించి. పూర్తి బ్యాటిల్ ఫ్యాటీగ్స్‌లో వున్నాడతడు. తలమీద శాండ్ కలర్ కౌబాయ్ హ్యాట్. అల ఒకగా తలపైకెత్తి, చుట్టూ చూస్తాడు. ఎడం చెయ్యి పైకెత్తి, తలుపుకున్న బ్రాస్ నాకర్‌తో నూతారంగా తలుపు కొడతాడు.

లోపల్నించి ఎవరో వస్తున్న నవ్వడి. తలుపులు తెరచుకుంటాయి. కమేరా ఏంగిల్ మళ్ళీ మారింది. ఇంట్లోంచి హీరోని ఫేస్ చేస్తోంది. లైటింగ్ హీరో వెనకాల్నించి పడుతుండడం వల్ల మొహం నీడల్లో కలిసి మంచి గ్లామర్‌గా కనిపిస్తోంది.

హీరో కళ్ళు తలుపు తెరచినతని మీదే ఉన్నాయి. ఆ చూపుల్లో నిర్లక్ష్యం, ధైర్యం, మగతనం ప్రతిఫలిస్తున్నాయి. ఎంత బాగా చూపించాడు? కమేరా ఇప్పుడు హీరో చేతుల మీద ఫోకస్ అయింది. ఆ చేతులు అతి నిదానంగా హీరో వేసుకున్న జర్కిన్ని తప్పించాయి. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ వెన్నులో వణుకు పుట్టిస్తోంది. పోల్డర్‌ని అంటి పెట్టుకున్న లెదర్ షీట్ లోంచి, మెలికలు తిరిగి అందంగా కత్తిని బయటికి తీశాయవి.

తలుపు తీసినతని కళ్ళలో భయం కనిపిస్తోంది. హీరో చేతులు వేగంగా కదిలాయి. ఆ కత్తి ఒక్కసారిగా అతని కడుపులోకి దూసుకు పోయింది. మాటా మంతీ లేకుండా దబ్బున వెనక్కి పడ్డాడతడు. ఆ కళ్ళు నిస్తేజంగా పైకి చూస్తున్నాయి.

హీరో కత్తి తీసి అతని బట్టలకే నిర్లక్ష్యంగా తుడిచి నిదానంగా బయటికి వచ్చి కారెక్కి వెళ్ళిపోతాడు. ఇదంతా ఒక్క నిముషంలో జరిగిపోతుంది. ఎంత సింపుల్? ఆ షాట్ మొత్తం స్లోమోషన్‌లో తీశాడు. ఎంత గ్లామరిస్‌గా వుంది?

ప్రసాద్ నిదానంగా కళ్ళు తెరచాడు. అవి హిప్నాటైజ్ చేసినట్టు ఎటో శూన్యంలోకి చూస్తున్నాయి. హత్య చేయాలన్న కోరిక బలంగా కనబడుతోంది వాటిల్లో.

***

''నాన్నా రెండొందలు కావాలి'' తలొంచుకొని అడిగాడు ప్రసాదు.

''ఆ పర్సులో వున్నాయి తీసుకో' ఎందుకో అనికూడా అడక్కుండా ఇచ్చాడు తండ్రి.

డబ్బు తీసుకుని బజార్న పడ్డాడు ప్రసాదు. తొందర తొందరగా నడుచుకుంటూ పాత బస్తీకి చేరుకున్నాడు. అక్కడ ఏ సైజులో కావాలంటే ఆ సైజులో, ఏపేపులో కావాలంటే అపేపులో కత్తులు బహిరంగంగా అమ్ముతారు. లైసెన్సులు, పోలీసుల బెడదే ఉండని ప్రదేశమని ప్రతీతి.

ప్రసాదు ఓ షాపులోకి నడిచాడు. బల్లమీద పేర్చిపెట్టున్న కత్తుల్లోంచి, తను సినిమాలో చూసిన కత్తిలాంటిది ఎన్నుకుని అడిగిన డబ్బు చెల్లించి బయట పడ్డాడు. కౌంటర్ వెనకాలున్న వాడి చూపుకి కంగారు పడ్డాడు. ఒక్కసారి సినిమా హీరోని తల్చుకుని ధైర్యం తెచ్చుకున్నాడు. మనసుని అదోలాంటి తెగింపు ఆవహించింది. శరీరం తేలిపోతున్నట్టుంది.

చుట్టూ చూస్తూ మెల్లగా నడుస్తున్నాడు ప్రసాదు. ''ఎవర్ని హత్య చెయ్యా''లన్న ప్రశ్న మెదడుని తొలిచేస్తోంది.

''పక్కింటి పిన్నిగారి మొగుడ్ని పొడిస్తే?'' ''ఛీ... ఛీ... మరీ ముసలాడు. పైగా పెద్ద పొట్ట. ఈ కత్తి ఆ పొట్టలో దిగుతుందా''?

''ఎదురింటి మెడికల్ రిప్రజెంటిటివ్ సుందరాన్ని పొడిస్తే''?

''ఆవును, సుందరం బలంగా ఎత్తుగా వుంటాడు. అటువంటి వాడిని చంపితేనే మంచి థ్రిల్ వస్తుంది.''

ఆ ఆలోచనే ఉత్సాహానిస్తోంది. ఎప్పుడెప్పుడు ఇంటికి చేరుకుంటానా, ఎప్పుడు రాత్రవుతుందో, ఎప్పుడు సుందరాన్ని పొడుద్దామా అన్న ఆలోచనల్తో, రోడ్డుమీద నడుస్తున్నాడన్న స్పృహలేకుండా పోయింది ప్రసాదుకి.

''బాబోయ్ హత్య.... ఎవర్నో చంపేశారు.... పారిపొండి... పారిపొండి...'' పెద్దగా కేకలు వినిపించాయి. ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి బయటికి వచ్చి చుట్టూ చూశాడు.

రోడ్డుమీద నడుస్తున్న వాళ్ళు చెల్లా చెదురుగా పరిగెత్తటం మొదలు పెట్టారు. షాపులు మూసేస్తున్నవాళ్ళు, వాటిల్లోకి జొరబడి దాచుకోడానికి ప్రయత్నం చేస్తున్న వాళ్ళ కేకలతో ఆ ప్రాంతం అంతా గందరగోళంగా వుంది.

ప్రసాదు మనసు అసూయతో నిండిపోయింది. తను చేద్దామనుకుంటుండగానే ఎవడో చేసేశాడు. గబగబా అటువేపు నడిచాడు. మనసు ఉరకలు వేస్తోంది. నిజమైన హత్యని కళ్ళారా చూడబోతున్నాడు. ఇంతలో ఎవరో ''అదే శవం'' అంటున్నారు. తల తిప్పి అటు చూశాడు.

కాళ్ళకి రాళ్ళు కట్టినట్టు సడన్‌గా ఆగిపోయాడు. తలలోంచి కళ్ళు బయటికి వస్తున్న అనుభూతి. చెవులు వినిపించడం మానేసాయి. రక్తం గడ్డకట్టుకు పోతున్న భావం. కాళ్ళూ, చేతులు ఒణికి పోతున్నాయి. తలలోంచి చెమటలు ధారగా కారిపోతున్నాయి. కడుపులో తిప్పుతున్న ఫీలింగ్. చూడలేక కళ్ళు మూసుకున్నాడు. అదృశ్యం కళ్ళముందు ప్రత్యక్షం అయింది వదలనన్నట్టు.

—మెడ తెగి వేళ్ళాడుతోంది. పొట్టలోంచి పేగులు బయటికి వచ్చాయి. శరీరం అంతా గొడ్డలితో నరికి నట్టు గాయాలు. తెరచుకునున్న ఆ కళ్ళల్లో ఆశ్చర్యం, భయం, కలగావులగంగా కనిపిస్తున్నాయి.

అతని వయసు పాతిక్కి మించదు.

ఆఫీసుకి వెళ్తున్నట్టున్నాడు. లంచ్ బాక్స్ దూరంగా పడి అన్నం రోడ్డంతా చిందర వందరగా పడింది. ఎవరో చిన్న పాపాయి ఫోటో చేతిలో ఉంది. ఆ పిల్ల అమాయకంగా నవ్వుతోంది. బహుశా కూతురు కావచ్చు.

ఎంత హృదయ విదారకంగా వుందా దృశ్యం? ఏడుపు తన్నుకొస్తోంది ప్రసాదుకి. ఆగకుండా వెక్కి వెక్కి ఏడవడం మొదలు పెట్టాడు.

సడన్‌గా వాంతి అయింది. తల తిరిగి రోడ్డు మీద పడ్డాడు. ఇంత అసహ్యంగా బీభత్సంగా వుండే హత్యని, ఆ సినిమాలో అంత గ్లామరస్‌గా, అంత మాన్లీగా ఎలా చూపించారు? ప్రాణాన్ని బలవంతంగా తీయడం ఇంత భయంకరంగా వుంటుందా? ఆ విషయాన్ని జీర్ణించుకోలేక పోతోంది ప్రసాదు మనసు.

బొడ్లో దోపుకున్న కత్తి నాగుపాములా భయంకరంగా వుంది ప్రసాదు చేతికి. దాన్ని బయటికి తీసి బలంగా విసిరాడు అవతలకి. పక్కనే పారుతున్న మురిక్కాలువలో పడి కనిపించకుండా పోయింది.

జ్ఞాన గవాక్షాలు తెరచు కుంటుండగా, స్పృహ తప్పిందతడికి.

***

## రోబటిక్ రోవర్

భూతలం మీద కాని, అంతరిక్షంలోకాని మానవులు స్వయంగా నిర్వహించలేని పనులెన్నో ఉంటాయి. ఎగుడు దిగుడు నేల మీద సునాయాసంగా ప్రయాణించగల రోబొటిక్ ఆల్ టెర్రయిన్ లూనార్ ఎక్స్‌ప్లోరేషన్ రోవర్‌ను శాండియా నేషనల్ లేబరేటరీవారు రూపొందించారు. అడుగు పొడవున్న ఈ రోవర్, చంద్రుడి ఉపరితలాన్ని అన్వేషించటానికి, మంటల నార్పటానికి, విష రసాయనాలను తొలగించటానికి ఉపయోగపడగలదు.